అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 13 నవంబర్ 2024 పేజీలు : 04

- గోరంట్ల మండలం నార్సింపల్లి వాసి గొల్ల ఆదినారాయణకు జీవితాంతం జైలు శిక్ష
- బాధిత చిన్నారికి రూ.10 లక్షల నష్టపరిహారం అంటూ కోర్టు తీర్పు
- నాటి సిఐ జయనాయక్ కేసు నమోదు..సాక్షులను ప్రవేశపెట్టడంలో ప్రస్తుత సిఐ శేఖర్ బృందం సక్సెస్

5 ఏళ్ల చిన్నారి రేప్ కేసులో జీవితఖైదు

కేసును ఛేదించిన నాటి డిజిపి, సిఐలు



గోరంట్ల, నవంబర్ 12 ప్రభాతవార్త

గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామానికి చెందిన గొల్ల ఆదినారాయణ 5 ఏళ్ల చిన్నారిని మానభంగం చేసిన ఘటనలో అనంతపురంలోని స్పెషల్ షెషన్ కోర్టులో జీవిత ఖైదుతో పాటు 10 లక్షల రూపాయల నష్టపరిహారం విధిస్తూ జడ్జి రాజ్యలక్ష్మి తీర్పు వెలువరించింది. వివరాలు ఇలా వున్నాయి. 2020 నవంబర్ 18న గోరంట్ల మండలంలోని నార్సింపల్లి గ్రామంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన 5 సంవత్సరాల చిన్నారి ఇంటి వద్ద ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన గొల్ల ఆదినారాయణ మాయమాటలు చెప్పి తన ఇంటిలోకి పిలుచుకుపోయి మానభంగం చేశాడని చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి సిఐ జయనాయక్ క్రైమ్ నెంబర్ 555/2020 సెక్షన్ 376, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం అనంతపురం దిశా పోలీసుస్టేషన్ అప్పటి డిఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు ఈ కేసును దర్యాప్తు చేసి అనంతపురంలోని స్పెషల్ సెషన్ ట్రయల్ కేసు జడ్జ్‌కు చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది. ఈ కేసుపై సంబంధిత కోర్టు జడ్జి రాజ్యలక్ష్మి పది మంది సాక్షులను విచారించి జరిగిన సంఘటన నిజం అని తేలడంతో మంగళవారం ముద్దాయి గొల్ల ఆదినారాయణకు జీవితఖైదు విధిస్తూ బాధితురాలికి 10 లక్షల నష్టపరిహారం అందచేయాలని తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ కేసులో స్పెషల్ పిపిగా ఇ.శర్మ ప్రాసిక్యూసర్ తరుపున వాదనలు వినిపించారు. గోరంట్ల సిఐ శేఖర్ పర్యవేక్షణలో కోర్టుకు సాక్షులను హాజరు పరిచి శిక్ష ఖరారు కావడంతో గోరంట్ల పోలీసులు కీలకపాత్ర పోషించారు. ఇందులో కోర్టు లైజర్ ఆఫీసర్ ఏఎస్ఐ శ్రీనివాసులు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ వివి నాయక్, కానిస్టేబుల్ పి.సుధాకర్, కరుణాకర్‌రెడ్డిలు ముద్దాయికి శిక్ష పడడంలో కీలకపాత్ర పోషించారు.

ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకునే దిశగా బడ్జెట్ ఉంది

- సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇచ్చారు
- కరవు సీమ అనంతకు పెద్ద పీట వేయడం ఆనందంగా ఉంది
- బడ్జెట్‌పై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందన

అనంతపురం అర్బన్, నవంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఐదేళ్ల పాటు జరిగిన ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకునే దిశగా కూటమి ప్రభుత్వంలోని తొలి బడ్జెట్ అడుగులు వేసినట్టు ఉందని అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఓవైపు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూనే అభివృద్ధికి కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చారని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విడుదలచ ఏసిన బడ్జెట్ మీద దగ్గుపాటి తన అభిప్రాయాన్ని ఒక ప్రకటన ద్వారా విడుదల చేశారు. వాస్తవంగా గత ఐదేళ్లలో జరిగిన తప్పిదాలను సరిచేస్తూ.. ఇప్పుడు రాష్ట్రాన్ని మ ఉందుకు తీసుకెళ్లడం అంటే సులువైంది కాదన్నారు. అనేక సవాళ్లు, ఆటుపోట్ల మధ్య ప్రయాణం సాగించాల్సిన సమయంలో బడ్జెట్ కూర్పు చాలా అద్భుతంగా ఉందన్నారు. 2.94 లక్ష కోట్లతో ఏ రంగానికి ఎంత ప్రధాన్యత ఇవ్వాలన్నది ప్రాధాన్యత ప్రకారం సమతూకం వేసినట్టుగా ఉందన్నారు. ఓవైపు అమరావతి రాజధాని, ఇంకో వైపు పోలవరం లాంటి కీలకమైన ప్రాజెక్టులు నిర్మిస్తునే.. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే విధంగా కేటాయింపులు జరిగిందన్నారు. ఒక్క పట్టణాభజవృద్ధికే 16,705 కోట్లు కేటాయించారని, దీని వలన అనంతపురం నగరం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా బడ్జెట్ రూపొందించారని ఇందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశశ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

సిఎస్ఆర్ నిధులతో మెరుగైన ప్రభావం చూపండి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

సిఎస్ఆర్ నిధులపై అధికారులు, యాజమాన్యాలతో చర్చిస్తున్నజిల్లా కలెక్టర్

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:

పరిశ్రమల యజమాన్యాలు సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేసి సమాజంపై మెరుగైన ప్రభావం చూపించాలని జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్ కోరారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని వివిధ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులతో సి ఎస్ ఆర్ నిధుల వినియోగం, ఇప్పటివరకు పూర్తి కాబడిన పనుల వివరాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సి ఎస్ ఆర్ వినియోగానికి సంబంధించిన వివరాలు అన్నీ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని, ప్రస్తుతం చేపడుతున్న పనులకు అనుగుణంగా కొత్త తరహా కార్యకలాపాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సిఎస్ఆర్ నిధులను జిల్లాలోని స్థానిక ప్రాంతాలలో వినియోగించడానికి జిల్లా కలెక్టర్ ద్వారా ముందస్తు అనుమతి కచ్చితంగా తీసుకోవాలన్నారు. సిఎస్ఆర్ పనులలో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను విధిగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల మరమ్మత్తులు, ఆరోగ్య సంరక్షణ కార్యకలాపాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో సి ఎస్ ఆర్ పనులు పటిష్టంగా అమలు చేయాలి, ఇందు కొరకు కంపెనీలు, కలెక్టర్ జాయింట్ ఖాతాలో మొత్తాన్ని జమ చేయాలని, ఆ తర్వాత పనులను అప్పగించి అమలు చేయాలన్నారు. అన్ని పనులు షెడ్యూల్-7లో మాత్రమే ఇవ్వబడతాయి. దిళీళి వెబ్‌సైట్‌లÕ »»»csr-sssdistrict.com »»»మండలాలను సిఎస్ఆర్ లాగిన్‌లో జోడించాలని, వచ్చే నెల సమావేశానికి కచ్చితంగ డిఆర్‌డిఏ పి డి, ఎల్ డి ఎం, ఐ సి డి ఎస్ పి డి, హిందూపురం కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌లు వచ్చే విధంగా చూడాలని సిపిఓను ఆదేశించా రు. అలాగే సమాజ అభివృద్ధి కొరకు అవసరమైన అంశాలపై ప్రత్యేక చొరవ చూపాలని, విపత్తు ఎదుర్కొనే అత్యవసర చర్యల నిర్వహణలో కూడా సిఎస్ఆర్ నిధులు అవసర మని అందువల్ల కొంతమేరకు బడ్జెట్ కూడా డిపాజిట్ చేయాలన్నారు. పరిశ్రమల యాజమా న్యాలు సమాజ ప్రయోజనకరంగా ఆదర్శంగా నిలవాలన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సిపిఓ విజయకుమార్ , పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, డిపిఓ సమిత, డిఇఓ కృష్ణప్ప, జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బయ్య, డిఎంహెచ్ఓ డాక్టర్ మంజువాణి, వివిధ కంపెనీల అధికారులు, పాల్గొన్నారు.

20 నుంచి విద్యుత్ చార్జీల పెంపుపై ఏపిలో నిరసన కార్యక్రమాలు

- రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు తగ్గించేవరకు ఆందోళనలు
- మాజీ మంత్రిని అదుపులోకి తీసుకోవడం సరైంది కాదు - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడి

అనంతపురం, నవంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి రాగానే చార్జీలు తగ్గింపుపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా 18 వేల కోట్ల రూపాయల భారాన్ని విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై మోపుతున్నారని విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు ఈ నెల 20 నుంచి 30వ తేది రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ 2,94,427 కోట్లతో విడుదల చేసిందన్నారు. ఈ బడ్జెట్ వల్ల ఆశించినంత ప్రయోజనాలు ఏ మాత్రం వర్తిస్తుందో చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొని రాకుండా ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. 6.72 కోట్ల రూపాయలు ప్రజలపై విద్యుత్ భారం డిసెంబర్‌లోగా వస్తుంది కానీ కిలోగా 11 వేల కోట్ల రూపాయల పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయడం జరిగిందన్నారు. ఈ నెల 19లోపల అభ్యంతరాలు ఉంటే తెలియజేయానలి కోరడంతో సిపిఐ పార్టీ తరపున అభ్యంతరాలను లేఖ ద్వారా రాయడం జరిగిందన్నారు. విద్యుత్ చార్జీలకు నిరసనగా ఈ నెల 19న విజయవాడలో భారీ ఎ త్తున వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 20 నుంచి 30 తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా 23 జిల్లాల్లో ప్రజలను చైతన్యం పరుస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టి విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు ఉద్యమిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పట్టాల విషయంలో పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇస్తూ ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలన్నారు. సోషల్ మీడియాలో రాజకీయాలకు సంబంధం లేని క ఉటుంబ సభ్యులపై బూతులు మాట్లాడడం నీచమైన చర్య అన్నారు. మాజీ మంత్రి రాజకీ యాలను విమర్శించాడని పోలీ సులు అదుపులోకి తీసుకో వడం సరైంది కాదన్నారు. సిపి ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగ దీష్ మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం 41, 421 పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇల్లు కట్టుకోవడానికి సరైన నిధులు ఇవ్వక పోవ డంతో 60 శాతం మంది ఇల్లు కట్టుకోలేక పోయా రన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టాలు ఇస్తామని చెప్పడం జరిగిం దన్నారు. ఇంత వరకు గృహ నిర్మాణా లకు ఆదేశాలు ఇవ్వలేదన్నారు. ఇల్లు నిర్మానానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.1.50 లక్షల నుంచి 1.20 వేలకు తగ్గించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇచ్చే నిధులు పెంచే విధంగాకూటమి ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ.. ఇంటి పట్టాల దరఖాస్తులు పూర్తి చేసే కార్యక్రమాన్ని మొదలు పెట్టామన్నారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతి ఇంటికి సర్వే చేస్తూ ఇంటి పట్టాలు లేని వారికి దరఖాస్తులు ఇచ్చే విధంగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపడుతున్నా మన్నారు. ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సమాయ కార్యదర్శి పి.నారాయణస్వామి, నగర కార్యదర్శి ఎస్.శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సబ్యులు సి.లింగమయ్య, నగర కార్యదర్శి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఎమ్మెల్సీ పదవులు ఎవరికి దక్కేను..?

- ఆశల పల్లకిలో పలువురు నేతలు

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్

అనంతపురం, నవంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి రాబోయే కాలంలో ఎమ్మెల్సీ పదవులు ఎవరికి దక్కుతాయి అన్నది చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులు ఇప్పటికే రెండు దశల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నామినేటెడ్ పోస్టులు దక్కిన వాళ్లు ఆనందంతో ఉండగా పోస్టులు దక్కని వాల్లు అన్ని పార్టీల్లోనూ పలువురు నేతలు నిరాశతో ఉన్నారు. ముఖ్యంగా అధికార తెలుగుదేశం పార్టీలో ఎక్కువమంది ద్వితీయ శ్రేణి నాయకులు నామినేటెడ్ పోస్టుల కోసం ఆశ పెట్టుకున్నారు. ఇప్పటికీ ఎమ్మెల్యేలు,మంత్రుల చుట్టూ తిరుగుతున్న వారు ఉన్నారు. కొందరైతే ఏకంగా ఎమ్మెల్యేలను కాదని యువనేత లోకేష్‌బాబు, సీఎం చంద్రబాబునాయుడును వేర్వేరుగా కలిస్తూ.. వివిధ రూపాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో కొందరు ముఖ్య నియోజకవర్గ నేతలు ఎమ్మెల్సీ పోస్టుల కోసం ఎక్కువగా ఆశ పెట్టుకున్నారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, మడకశిర టిడిపి సీనియర్ నేత గుండుమల తిప్పేస్వామి, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, టిడిపి సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, బోరంపల్లి ఆంజినేయులు తదితరులు ఎమ్మెల్సీ పోస్టును ఆశిస్తున్నారు. పార్టీ అధినేత ఆశీస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి గత ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశించారు. టికెట్ దక్కలేదు.కర్నూలు జిల్లాలో పార్టీ పరిశీలకుడిగా చురుగ్గా పని చేశారు. సీనియర్ నేతగా పార్టీకి చేసిన సేవలు గుర్తింపుగా ప్రభాకర్‌చౌదరికి ఎమ్మెల్సీ పోస్టు ఇచ్చే అవకాశ: ఉందని పార్టీలోచర్చ నడుస్తోంది. టిడిపి నేత, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం గట్టి ప్రయత్నం చేస్తూ వచ్చారు. గత ఎన్నికల్లో హిందూపురం లోక్‌సభ టికెట్ ఆశించినా దక్కలేదు.రాబోయే కాలంలో రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ పోస్టుకు గుండుమలకు దక్కటం ఖాయమని పార్టీలో చర్చ జరుగుతోంది. అదే విధంగా ధర్మవరం నియోజకవర్గం, గుంతకల్లు నియోజకవర్గంలలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లుగా పరిటాల శ్రీరామ్, జితేంద్రగౌడ్‌లు పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు అండగానిలబడ్డారని, ఆ సేవలను గుర్తింపుగా ఎమ్మెల్సీ పోస్టులు దక్కుతాయని ఆ నేతల మద్దతుదారులు చెబుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నా ఎలాంటి గుర్తింపు లేదని, ఇప్పటికైనా టిడిపి నేత గడ్డం సుబ్రహ్మణ్యం లాంటి వారికి అవకాశం ఇవ్వాలని పార్టీలో అభిప్రాయం వ్యక్తం అవుతోంది. రాష్ట్ర కురుబ సంఘం నేతగా బోరంపల్లి ఆంజినేయులు గత ఎన్నికల్లో టిడిపి తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలు ప్రజా సంఘాలతో సంబంధాలు ఉన్న బోరంపల్లి ఆంజినేయులు కూడా పార్టీ అధినేత ఆశీస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. చంద్రదండు అధినేత ప్రకాష్‌నాయుడు లాంటి ఎందరో నాయకులు పార్టీ కష్ట కాలంలో కూడా వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో ఇ బ్బందులు ఎదుర్కొని ముందుకు సాగారు. అలాంటి నేతలను పార్టీ అధిష్టాన వర్గం గుర్తు పెట్టుకోవాలని పార్టీ క్రియాశాల కార్యకర్తలు కోరుతున్నారు. వచ్చే మార్చిలో ఎమ్మెల్సీ పోస్టులు భర్తీ అయ్యే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ పోస్టుల కోసం రాష్ట్రస్థాయిలో మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, పిఠాపురం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ తదితరుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఎమ్మెల్సీ పోస్టుల కోసం పలువురు నేతలు ప్రయత్నం చేస్తున్నారు. తాము పార్టీకి చేసిన సేవలు గుర్తించి తమకు అవకాశం ఇవ్వాలని పలువురు నేతలు ప్రయత్నం చేస్తున్నారు. జిల్లా నుంచి ఎవరికి ఎమ్మెల్సీ పోస్టులు దక్కుతాయి..? రాష్ట్ర పార్టీ ముఖ్యులు ఎవరికి అవకాశం ఇస్తారు అన్నది వేచి చూడాల్సిందే.

అపార్ జనరేషన్ సకాలంలో జరగకపోతే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 12 ప్రభాతవార్త

జిల్లాలో అపార్ జనరేషన్ సకాలంలో పూర్తిగా జరగకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం పాఠశాల విద్యాశాఖపై విద్యా, అనుబంధశాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యునైటెడ్ 2024-25 కింద జిల్లాలో మొత్తం 3,70,767 మంది విద్యార్థులు వుండగా ఇప్పటి వరకు 2,17,892 మంది విద్యార్థుల అపార్ జనరేషన్ పూర్తి చేసి 58.77 శాతం మాత్రమే పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 1,52,875 మంది విద్యార్థులకు అపార్ జనరేషన్ పూర్తి చేయాల్సి వుందన్నారు. అపార్ జనరేషన్‌లో వెనుకబడి వుండడం తగదని, సీరియస్‌గా ఈ ప్రక్రియను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్క పాఠశాలకు డిజిటల్ అసిస్టెంట్‌ను కేటాయించాలని, వారికి అపార్ జనరేషన్ పనిని అప్పగించాలని డిఇఒను ఆదేశించారు. ప్రతి మండలాన్ని రెండుగా విభజించి ఇద్దరు ఎంఇఒలకు సగం చొప్పున పాఠశాలను కేటాయిస్తూ సర్కులర్ ఇవ్వాలన్నారు. అప్డేషన్‌కు ఒకటి, అపార్ ఐడి జనరేషన్‌కి ఒక టీంలను, నామినల్ రోల్స్ కోసం ఒక టీంలను ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించి ప్రతి పాఠశాలలో మూడు బృందాలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, ఇవ్వకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. వెనుకబడిన మండలాలు అపార్ జనరేట్‌లో పురోగతి చూపించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇందులో ఎలాంటి అసలత్వం వుండరాదన్నారు. జిల్లాలో మొత్తం 17,901 మంది డ్రాప్ అవుట్‌లు వుండగా ఇందుకు సంబంధించిన మొత్తం రిపోర్టును వెంటనే అందచేయాలన్నారు. టీచర్ అటెండెన్స్ రిపోర్టు, టీచర్ ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ పూర్తిస్థాయిలో వుండాలని, క్షేత్రస్థాయిలో టీచర్లు సమయానికి పాఠశాలకు రావాలని, విద్యార్థుల అటెండెన్స మరింత పెరగాలన్నారు. పాఠశాలల తనిఖీకి సంబంధించి ఆర్‌జెడి, డిఇఒ, డిప్యూటి డిఇఒ, ఎంఇఒలు వారికి కేటాయించిన లక్ష్యాల ప్రకారం పూర్తి శాతం తనిఖీలు చేయాలని, హెడ్మాస్టర్ల తనిఖీలు కూడా వంద శాతం జరగాలన్నారు. పిఎంశ్రీ ప్లేగ్రౌండ్‌లకు సంబంధించి 92 మంజూరు కాగా 48 ఇప్పటికే పూర్తికాగా, మరో 44 పురోగతిలో వున్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యా సెక్టర్‌లో వున్న అనుబంధ శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన నోట్స్ తయారు చేసి 24 గంటల్లో తమకు అందించాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఇఒ ప్రసాద్‌బాబు, డిపిఒ నాగరాజునాయుడు, సోషల్ వెల్ఫేర్ జెడి ప్రతాప్, సూర్యనారాయణరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిటిడబ్ల్యుఒ రామాంజినేయులు, సమగ్ర శిక్ష ఏపిసి నాగరాజు, ఆధార్ నోడల్ అధికారి నారపరెడ్డి, ఏపిడబ్ల్యు, ఐడిసి ఇఇ రమణారెడ్డి, డిఇఇ జయరాములు, సిఎంఒ గోపాల్, ఏఎంఒ చంద్రశేఖర్‌రెడ్డి, ఏపిఎం నాగరాజు, ఎంఇఒలు, తదితరులు పాల్గొన్నారు.

హాజరైన అధికారులు

ప్రభుత్వ విప్‌గా కాలవ శ్రీనివాసులు నియామకం

అనంతపురం, నవంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో శాసనసభ ప్రభుత్వ విప్‌గా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును నియమిస్తూ మంగళవారంఉత్తర్వులు వెలువడ్డాయి. మాజీ మంత్రిగా, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఉన్నకాలవ శ్రీనివాసులుకు ప్రభుత్వ విప్ పోస్ట్ దక్కింది. గతంలో పార్టీలోనూ ప్రభుత్వంలోనూ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్‌గా జివి ఆంజినేయులు (టిడిపి) నియమించించారు. చీఫ్ విప్‌తోపాటు మరో 15 మందిని శాసనసభ విప్ నియమించారు. 15 మందిలో ఒకరు బిజెపి, ముగ్గురు జనసేన, మిగతావారు టిడిపి వారు ఉన్నారు.

రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

కేటిఎస్‌లో అంతర్జాతీయ గణక దినోత్సవం

రాయదుర్గం రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రఘురామమూర్తి

వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని కేటిఎస్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ గణక దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి డాక్టర్ ఆర్.రఘురామమూర్తి అధ్యక్షత వహించి ప్రసంగించారు. గణక శాస్త్రం మన నిత్యజీవితంలో చాలా అవసరమని, గణకశాస్త్ర విషయాలపై పట్టు సాధించడం విద్యార్థులను ఉన్నత స్థాయికి చేరుస్తుందని సూచించారు. ఈ సమావేశానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన చార్టెడ్ అకౌంటెంట్ సిఏ విరుపాక్షిరెడ్డి మాట్లాడుతూ గణకశాస్త్రం క్లిష్టమైనదేమీ కాదని, గణక శాస్త్రంలో ప్రతి ఒక్కరూ నైపుణ్యాలను సాధించవచ్చునని తెలిపారు. విశిష్ట అతిథి వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు ఏ.రాధాకృష్ణ మాట్లాడుతూ గణక శాస్త్ర సంబంధిత ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యార్థులు గణకశాస్త్రం నైపుణ్యాలను పెంచుకున్నట్లయితే అవి ఉన్నత స్థాయికి చేరుస్తాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ గణకశాస్త్రం అన్ని రంగాల వారికి అవసరమనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ శాస్త్ర విభాగ అధ్యాపకురాలు హెచ్.ఫరీసా ఫిర్దోస్ మరియు వాణిజ్య శాస్త్ర విభాగ అధ్యాపకులు ఎం.పాండురంగ, ఈ.వినోద్‌కుమార్, సి.హరికుమార్, ఎస్.లీలావతి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో నూతన ప్రింటర్‌ను అందించిన సర్పంచ్

బ్రహ్మసముద్రం నవంబర్ 12 ప్రభాతవార్త,

సచివాలయంలో నూతన ప్రింటర్‌ను అందించిన దృశ్యం

పడమటి కోడిపల్లి సచివాలయంలో 6 నెలలుగా ప్రింటర్ పనిచే యక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వార్త కథనంలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు సర్పంచ్ మమతగంగాధర మంగళవారం నూతన ప్రింటర్ రూ20 వేలు పంఛాయితీ నిధులతో ప్రింటర్‌ను అందించారు బయోమెట్రిక్‌లు పనిచేయక పోవడంతో వాటిని బాగుచేయించిన సర్పంచ్.

పొలంపిలుస్తుంది కార్యక్రమం

బ్రహ్మసముద్రం నవంబర్ 12 ప్రభాతవార్త,

పొలంపిలుస్తుంది కార్యక్రమం దృశ్యం

మండల కేంద్రంలో మంగళవారం ఏఓ సరిత రైతుల పొలాలోకి వెళ్ళి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులకు రబీలో వేసేపంటలలో మెలుకువలు అధిక దిగుబడికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు తెలిపారు. అనంతరం అర్‌బీకేలో రైతులకు రభీపంటల భీమా చేయించుకొంటే పంటకు ఇన్సూరెన్స్ వుంటుందని వర్షాలవల్ల జరిగే నస్టాలకు ఇన్సురెన్స్ కంపెనీలు భీమా అందిస్తుందని వివరించారు.మంగళవారం బ్రహ్మసముద్రం ఏఈఓగా నందకిరణ్ భాధ్యతలు చేపట్టారు ప్రమోషన్‌లో భాగంగా శెట్టూరునుండి ఇక్కడికి వచ్చినట్టు తెలిపారు.పొలం పిలుస్తుంది కార్యక్రమంలో విహెచ్ఏలు నాగేంద్ర,ధనుంజయ,రంగస్వామి కార్యక్రమంలో పాల్గొన్నారు.

మా డబ్బులు మాకు ఇప్పించండి

- మహిళా సంఘం డబ్బును మోసపూరితంగా కాజేత

కుందుర్పి, నవంబర్ 12 ప్రభాతవార్త

న్యాయం చేయాలని ధర్మతేజకు వివరాలను వెల్లడిస్తున్న మహిళా సంఘ సభ్యులు

మండల పరిధిలో జమ్మలగుంపల వినాయక మహిళా సంఘంలో పది మంది సభ్యులు డబ్బులు ఏడు లక్షల 42,00 ఆ సంఘంలోని లీడర్ సునీత ఆమె భర్త రవి ఇద్దరూ కలిసి మోసం చేసినట్లు సంఘం సభ్యులు మంగళవారం వెళ్లడించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు టిడిపి నేత దేవినేని ధర్మతేజ వద్దకు వెళ్లి తమ గోడును వెల్లడించారు.. వినాయక మహిళా సంఘం పది మంది సభ్యుల నగదును ప్రతి నెల 27వేల రూపాయలు బ్యాంకులో కట్టొస్తామని మహిళా సభ్యులతో తీసుకుని బ్యాంకులో కట్టి స్లిప్ తెచ్చి చూపించ సాగారని, దానిపైన 27వేలు రూపాయలు ప్రతినెలా రాసి బ్యాంకు సీలును డూప్లికేట్ తయారు చేసి బ్యాంకు స్లిప్‌పై సీలు గుద్ది ఆ మహిళలకు స్లిప్పులను అందజేసేవాడన్నారు. మహిళా సంఘ సభ్యులు కెనరా బ్యాంకు వెళ్లి విచారిస్తే బ్యాంకు మేనేజర్ మీ సంఘం తీసుకున్న రుణం కట్టలేదని వినాయక మహిళా సంఘం పది మంది సభ్యులకు తెలిపారు. పది మంది సభ్యులు సునీత, రవి వారింటికి వెళ్లి అడిగితే మొదట కట్టామని మాట్లాడినా.. గట్టిగా అడిగే సరికి బుకాయిస్తూ మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోపోండి అని దౌర్జన్యం చేస్తూ మాపైనే తిరగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినాయక మహిళా సంఘం పది మంది సభ్యులు కుందుర్పి ఇన్‌చార్జ్ టిడిపి దేవినేని ధర్మతేజ వద్దకి వెళ్లి జరిగిన విషయాన్ని వివరించారు. మీకు న్యాయం చేస్తామని మహిళలకు మీ డబ్బులు రికవరీ చేస్తానని హామీ ఇచ్చారు.

పిల్లలకు అక్షరాభ్యాసం

బెలుగుప్ప, నవంబర్ 12 ప్రభాతవార్త

అక్షరాభ్యాసం చేయిస్తున్న స్వామి

మండల కేంద్రంలో శ్రీవినాయక ధ్వజస్తంభ ప్రతిష్టలో భాగంగా 3వ రోజు ఉదయం 108 కొబ్బరి కాయలు హోమం, 10 గంటలకు పిల్లలకు సరస్వతి అక్షరాభ్యాసంను శ్రీ బ్రహ్మశ్రీ శ్రీరంగం సర్వ మన్మోహన్‌చే పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తూ సరస్వతి దేవి గురించి విద్యార్థులకు తెలియజేశారు. అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు కూడా శ్రీనివాస విద్యానికేతన్ శ్రీనివాసులు అందజేశారు. ప్రతి ఒక్కరూ హోమం చేసిన నాణ్యాలను తీసుకుని వెళ్తే మీకు మంచి జరుగుతుందని విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు ఈశ్వరప్ప తెలిపారు. సాయంత్రం శత్రుదోష నివారణ పూజ, దీపారాధన, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్నవారికి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వినాయక ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

టమోటా రైతులకు వాతావరణ బీమా వర్తింపు

కంబదూరు, నవంబర్ 12 ప్రభాతవార్త

బీలో టమోటా పంట సాగు చేసిన రైతులకు వాతావరణ బీమా వర్తిస్తుందని కంబదూరు మండలం ఉద్యాన శాఖ అధికారి గౌసియా బీ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. టమాట పంట సాగు చేస్తున్న రైతులు ఈ పంట నమోదు తో పాటు ఎకరాకు 1600 ప్రకారం డిసెంబర్ 15 వ తేదీలోపు ప్రీమియం చెల్లిస్తే పంట నష్టం జరిగినప్పుడు రూ.32 వేలు రూపాయలు బీమా బీమా వర్తిస్తుందని అన్నారు. టమోటా పంట సాగు కోసం బ్యాంకుల్లో రుణాలు తీసుకొని రైతులు ఆయా బ్యాంకుల్లో ప్రీమియం చెల్లించాలన్నారు రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని తెలియజేశారు.

భక్త కనకదాసు 537వ జయంతి మహాసభను విజయవంతం చేయండి

కరపత్రాలను విడుదల కురుబ సంఘం నాయకులు.

కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త:

పట్టణంలోని స్థానిక శ్రీ భక్త కనకదాసు కళ్యాణ మండపం నందు కళ్యాణదుర్గం నియోజకవర్గం కురుబ సంఘం అధ్యక్షులు కామక్కపల్లి నాగరాజు ఈ నెల 18న జిల్లా కేంద్రంలలోని కేటిఆర్ ఫంక్షన్ హాలు నందు ప్రభుత్వ లాంఛనాలతో రాష్ట్రస్థాయిలో 537వ కనకదాసు జయంతి మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లాంఛనాలతో రాష్ట్రస్థాయిలో 537వ కనకదాసు జయంతి మహాసభలకు బీసీ సంక్షేమ జోలిశాఖ మంత్రి వర్యులు, సవితమ్మ, హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే.పార్థసారథి, కర్నూలు పార్లమెంట్ సభ్యులు పంచలింగాల నాగరాజు, రాష్ట్ర కురువ కార్పొరేషన్ ఛైర్మెన్ దేవేంద్రప్ప, రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు, రాష్ట్రసీపీఐ కార్యదర్శి జగదీష్‌లతో పాటు జిల్లా కేంద్రంలో జరిగే కనకదాసు జయంతి మహాసభలకు రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు, జిల్లా అధ్యక్షులు టి.ఈశ్వరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసుకేరి లింగమూర్తి, రాష్ట్ర సలహాదారులు వసికేరి శివ, రాష్ట్ర నాయకులు కృష్ణమూర్తి, విటల్‌గొడు, చిత్రాసీనయ్య, నీలపాల రాజుగోపాల్, తాలుకా కమిటి గౌరవఅధ్యక్షులు దురదకుంటదొనస్వామి, తాలుకా అధ్యక్షులు కామక్కపల్లి నాగరాజు, రాష్ట్ర మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డీకే రామాంజినేయులు కళ్యాణదుర్గం నియోజకవర్గం మండలాలకురువ సంఘం అధ్యక్షులు తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున కళ్యాణదుర్గం నియోజకవర్గ ఐదు మండలాల మరియు పట్టణ మున్సిపాలిటి కురువకుల బాంధవులందరూ విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు.

బడి రుణం తీర్చుకో

- ఎస్ టైప్ కుర్చీలు స్కూలుకు అందజేత

బెలుగుప్ప, నవంబర్ 12 ప్రభాతవార్త

చైర్లు అందజేసిన దృశ్యం

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 పూర్వి విద్యార్థి 15వేలు విలువ చేసే ఎస్ టైప్ కుర్చీలను ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్‌కి అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఈ పూర్వ విద్యార్థి హరికృష్ణ కలెక్టర్ పర్సనల్ పిఏగా పని చేస్తున్నారని తెలుపుతూ అతనిని అభినందించారు. సిఆర్‌పి శంకర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలకు తరలిరండి..

లేపాక్షి , నవంబర్ 12 ప్రభాతవార్త:

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ 49వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో ఈనెల 27 నుండి 30వ తేదీ వరకు జరుగునున్నాయని ఈ మహాసభలకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన లేపాక్షిలో జూనియర్ కళాశాల ఆవరణలో రాష్ట్ర మహాసభల గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూవిజయనగరం వేదికగా 49వ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు నాలుగు రోజులపాటు జరగనున్నాయన్నారు. విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటికరణ, కాషాయకరణకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలోఉద్యమాలకు పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు పవన్, నితిన్, వసంత్, హరీష్, చరణ్, గిరి, మున్‌ఇఫ్, త్రి దేవ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

కంబదూరు, నవంబర్ 12 ప్రభాతవార్త

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికల సిద్ధం చేయాలని డి ఎల్ డి వో నాగేశ్వరరావు అన్నారు. కంబదూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎల్ డి వో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు విడుదల చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. దేనికి ఏ నిధులు ఖర్చు పెడుతున్నారో రికార్డుల్లో రూపొందించాలన్నారు. గ్రామాల్లో చేపడుతున్న పనులు, బిల్లులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి వో నాగేశ్వరరావు, ఎంపీడీవో రామచంద్ర, ఏవో తిప్పయ్య , ఇవోఆర్డి గూడన్న , మండల వ్యవసాయ శాఖ అధికారి జాఫర్, ఏపీవో సుజాత, ఏపీఎం రాజశేఖర్ ,ఆర్ అండ్ బి ఏఈ జర్జ్ సచివాలయ , ఐసిడిఎస్, వైద్య, విద్యుత్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలేరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

హాజరైన టీడీపీ యువ నాయకుడు దేవినేని ధర్మతేజ

శెట్టూరు, నవంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని అనుంపల్లి గ్రామంలో నూతన దేవాలయంలో పాలేరమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ యువ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున గారు, పాలవెంకటాపురం రామ్మోహన్ చౌదరిలు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.గ్రామంలో మారెమ్మ, దుర్గమ్మ దేవాలయాలను కూడా దర్శించుకున్నారు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తమ అభిమాన నాయకుల్ని ఘనంగా స్వాగతం పలికారు పురోహితులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు . ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

పనిభారం తగ్గించాలని వైద్యాధికారి మెమొరాండం ఇచ్చిన వైద్యసిబ్బంది

బ్రహ్మ సముద్రం.నవంబర్ 12. ప్రభాతవార్త

మండల కేంద్రంనందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాదికారి డాక్టర్ రాజేశ్ కుమార్ కు ఏ యన్ యం లు.యం ఎల్ హెచ్ పి లు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు విద్యాధికారి కి విన్నవిస్తు సచివాలయంనందు మాకు సర్వేనిర్వహించే పని అప్పగించారని అదేవిదంగా మావిడి నిర్వహణకు సంబంధించి గ్రామము నందు సర్వే నిర్వహిస్తు పనిభారం తో సతమత మవుతున్నమని కావున అధికారులు స్పందించి మాకు సచివాలయం బాధ్యతలు తప్పించేవిదంగా అధికారులు ప్రభుత్వానికి విన్నవించాలని తెలిపారు.అనంతరం వారికి చిన్న పిల్లలకు.న్యుమోనియా వ్యాధి .నివారణ అను అంశం.పై అవగాహన కల్పించ్చడ జరిగింది.

రబీ టమోటాకు బీమా

శెట్టూరు, నవంబర్ 12 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగారబీలో టమాట పంటను సాగు చేస్తున్న రైతులకు వాతావరణ బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు సెట్టూరు మండలం ఉద్యనాధికారి గౌసియా బేగం తెలిపారు. టమాట పంట సాగు చేసే రైతులు ఈ క్రాప్ నమోదు తో పాటు ఎకరాకు 1600/ రూపాయల ప్రకారం డిసెంబర్ 15 లోపల చెల్లిస్తే, పంట నష్టపోతే ఎకరాకు 32000/ రూపాయలు పొందవచ్చని తెలిపారు. టమోటా పంట సాగుకు బ్యాంకు రుణం తీసుకునే రైతులు ఆయా బ్యాంకులో ప్రీమియం చెల్లించాలన్నారు పంట రుణం తీసుకొని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ లేదా రైతు సేవ కేంద్రంలో భూమి 1తీ, ఆధార్, బ్యాంక్ అకౌంట్ , పంట ధ్రువీకరణ పత్రాలను సమర్పించి ప్రీమియం చెల్లించవచ్చు అన్నారు. మరిన్ని వివరాలకు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా మేనేజర్ కృష్ణ సాగర్ నెంబర్ను 9912275799 సంప్రదించాలని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

హిందూపురం టౌన్ నవంబర్ 12 ప్రభాతవార్త



విరాళం అందజేస్తున్న నవీన్, నిరంజన్

పట్టణంలోని గాంధీ కూడలి వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి ఎన్,ఆర్,ఎస్ ఈవెంట్స్ నరేంద్ర కుమారులు నవీన్ నిరంజన్ లు మంగళవారం రూ 2,01116 రూపాయలను విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు విరాళం అందజేసిన దాతలను శాశ్వత ప్రస్తిగా నమోదు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాఘవేంద్ర రాము చంద్రమోహన్ పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి శిక్షణ

హిందూపురం టౌన్ నవంబర్ 12 ప్రభాతవార్త

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై మంగళవారం ఎంపీడీవో సరస్వతి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి స్టేట్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ విద్యారమ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికతో గ్రామ పంచాయతీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కేంచారాయప్ప, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడిని పరామర్శించిన వేణురెడ్డి

హిందూపురం నవంబర్ 12 ప్రభాతవార్త

రవీంద్రారెడ్డిని పరామర్శిస్తున్న వేణురెడ్డి

హిందూపురం రూరల్ మండలం చలివేంద్ర గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు రవీంద్ర రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు దీంతో హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపికా భర్త వేణు రెడ్డి మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గా నీలాస్వామి ఎంపిక సర్వత్రా హర్షం

కళ్యాణదుర్గ, నవంబర్ 12 ప్రభాతవార్త

టిడిపికూటమిప్రభుత్వం ప్రకటించిన రాష్ట్రకురుబకార్పొరేషన్ కార్యవర్గంలో కళ్యాణదుర్గంనియోజకవర్గానికి చెందిన టిడిపి తెలుగుయువత నాయకుడు నీలాస్వామి ఎంపికఅయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా సర్వత్రా హర్షంవ్యక్తం అవుతోంది. నీలాస్వామి తెలుగు యువత అధ్యక్షుడిగా సమర్థతతో పనిచేయడంతో పాటు, ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టడంలో దిట్టగా పేరు పొందారు. అంతేకాకుండా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టిలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వరించినట్లు పార్టీలో హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా నీలాస్వామి ప్రభాతవార్తతో మాట్లాడుతూ తన సేవలను గుర్తించి కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వచ్చేందుకు కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం మరింత చురుకుగా పని చేస్తామని తెలిపారు.

భూనిర్వహిసతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయము ముందు రైతులు నిరసన

పెనుకొండ నవంబర్ 12 ప్రభాతవార్త

యోజకవర్గ పరిధిలో గోరంట్ల మండలంలోని పాలసముద్రం వద్ద నిర్మించనున్న బెల్ ,నిసాన్ కంపెనీల నిర్మాణాల కోసం భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం దాదాపు 200 రైతులు కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండాలు పట్టుకొని ఊరేగింపుగా ఆర్డీవో కార్యాలయం చేరుకొని పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ బిల్ నిసాన్ కంపెనీల నిర్మాణం కోసం గత 1 2 ఏళ్ల క్రితం వందలాది మంది రైతుల నుండి 853 ఎకరాలు ఎకరాలు భూములు సేకరించడం జరిగిందన్నారు అందులో దాదాపు 200 మంది రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు ఆర్ అండ్ ఆర్ కింద నష్టపోయారు చెల్లించాలని గతంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వైఖరి వీడలేదన్నారు తదనంతరం ఇటీవల రెవిన్యూ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేయగా వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేశారన్నారు అయినప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు దీనితో రెవెన్యూ అధికారులు ఆర్డీవో ఆనంద్ కుమార్ నుఫోన్లో సంప్రదించగా రెండు రోజుల తర్వాత కలవాలని తెలియజేయడంతో నిరసనకారులు ఆందోళన విరమించారు కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత నారాయణ వెంకటేశులు రైతులు గంగమ్మ వెంకట లక్ష్మమ్మ వెంకట్రాంరెడ్డి రమేష్ లు పాల్గొన్నారు.

ఎస్సైను సన్మానించిన ముస్లిం సోదరులు

బత్తలపల్లి, నవంబర్12 ప్రభాతవార్త

బత్తలపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సోమశేఖర్ ను ముస్లిం మైనార్టీ సోదరులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.మంగళవారం బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సోమశేఖర్ ను జామియా మసీద్, మదీనా మసీదుల ముతవల్లి సులేమాన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎల్ ఎస్ సుభహాన్,మోలా,గుండు సాబ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో,శాలువా కప్పి సన్మానించారు. అనంతరం జామియా మదీనా మసీదుల నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ విషయమై నెలకొన్న సమస్యలను ఎస్ఐ దృష్టికి కమిటీ సభ్యులు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కాంప్లెక్స్ బాడుగుల విషయంలో నెలకొన్న సమస్యను వక్ఫ్ బోర్డు దృష్టికి తీసుకువెళ్లారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్సై అడిగి తెలుసుకున్నారు.ఎస్ఐ ను కలిసిన వారిలో కమిటీ సభ్యులు ఖాసింవలి, మహమ్మద్ వలి తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు గ్రామసభలు

బత్తలపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా. గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ స్వర్ణలత పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గరిశలపల్లి గ్రామంలో సర్పంచు మాదిరెడ్డి పద్మావతి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆర్జీల రూపంలో అందజేయాలన్నారు. వాటిని పూర్తిగా విచారణ జరిపి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ గ్రామసభలో ఎంపీడీఓ నరసింహనాయుడు. ఏఓ ఓబిరెడ్డి, డిప్యూటి తహసీల్దార్ షణ్ముకుమార్, ఈఓఆర్డీ క్రిష్ణప్పలతో పాటు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతలకు అన్యాయం

ధర్మవరం, నవంబర్ 12 ప్రభాతవార్త

మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి

ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు చేనేతలకు అన్యాయం చేసిన బడ్జెట్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ.. 2 లక్షల 94 వేల కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్‌లో అనేక రంగాలకు గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్‌లో అదనంగా కేటాయింపులు చేసిన తెలుగుదేశం ప్రభుత్వం, వ్యవసాయం తరువాత మన దేశంలోనే చేనేత పరిశ్రమ రెండవది. ఇప్పటికే అనేక సంక్షోభాలను ఎదుర్కొంటున్న పరిస్థితి మనందరికీ తెలుసు. ఇటువంటి సందర్భంలో చేనేతకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వవలసింది పోయి ఎక్కడ కూడా చేనేతకు ప్రాధాన్యత ఇవ్వలేదు. ఎన్నికల సమయంలో చేనేత పరిశ్రమను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. గతంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం నేతన్న నేస్తం పథకానికి 198 కోట్లుతమ వార్షిక బడ్జెట్‌లో 200 కోట్లు కేటాయిస్తే.. ఆ ప్రభుత్వంపై బడ్జెట్‌లో 200 కోట్లు చాలదు కనీసం 1000 కోట్లు కేటాయించాలని అనేక ఆందోళనలో అన్ని సంఘాలతో పాటు ఆనాడు తెలుగునాడు చేనేత కార్మిక సంఘం కూడా ఆందోళనలో పాల్గొన్నదాన్ని గుర్తు చేశారు. మరి ఈ నాడు అందరితోపాటు వారు కూడా కోరిన విధంగా ఈనాడు కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించడంలో చిన్నచూపు చూడటం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రాష్ట్రంఓలని సహకార సంఘాలకు గత ఆరు సంవత్సరాల

03ATP12_03ATP12.qxd 12-11-2024 PM 11:39 Page 1

జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకోవాలి - ఎపిటిఎఫ్ నేతలు

జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో ఎపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ డిఈఓని జిల్లాలోని పలు ఉపాధ్యాయ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ హేతుబద్ధీకరణలో తప్పిదాలు- అసంబద్ధాలపై రిజిస్టర్ అయివున్నా..రెండు నెలలుగా పరిష్కారానికి నోచుకోని గ్రీవెన్స్‌లను తక్షణమే పరిష్కరించి బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అనంతపురం జిల్లాలో కోర్టు కేసుల కారణంగా నిలిచి పోయిన ఇంగ్లీష్ ప్రమోషన్ల సమస్యను విద్యాశాఖ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఇంగ్లీష్‌ప్రమోషన్ల సమస్యను పరిష్కరించుటలో కృషి చేయగలరని, 2003 డిఎస్సీ తర్వాత నుంచి విడుదల చేయని పెండింగ్‌లో ఉన్నటువంటి ఉపాధ్యాయ రెగ్యులరైజేషన్ లిస్టు తయా రు చేసి డిఈఓ బ్లాక్‌లో ఉంచవలెనని తదితర డిమాండ్లను చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు.

గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టండి

మాట్లాడుతున్న ఎంపిడిఓ విజయకుమారి

రాప్తాడు, నవంబర్ 12 ప్రభాతవార్త గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని మండల ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎంపిడిఓ విజయ కుమారి అన్నారు. ఈ కాంక్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ శ్రీహర్ష హాజరయ్యారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాల యంలో ఆర్టిజియస్ కార్యచరణ ప్రణాళిక 2024-25 మండల, గ్రామ స్థాయిలో ఎన్నికకైన సర్పంచులు, ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు, మండల అధికారులకు, అదే విధంగా గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక, బ్లాక్ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక 2025-26పై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శిలు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు హాజరయ్యారు.

దళితులు మహిళలు, బాలికలపై దాడులు దౌర్జన్యకాండలు ఆపాలని సిపిఎం ప్రజాపోరుయాత్ర

సిపిఎం ప్రజాపోరుయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో సిపిఎం పార్టీ అనంతపురం నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం దళితులు, మహిళలు, పిల్లలపై దాడులు ఆపాలని ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. నగరంఓలని పవర్ ఆఫీస్ సర్కిల్ దగ్గర ప్రారంభమై, మున్నా నగర్ అంబేద్కర్ నగర్, సంగమేష్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లాకార్యవర్గ సభ్యులు కామ్రేడ్ నల్లప్ప, అనంతపురం న్యూటౌన్‌కార్యదర్శి ఆర్‌వి.నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నేత నల్లప్ప మాట్లాడుతూ.. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని, దళితులు, మహిళలు, బాలికలపై అత్యాచారాలు, దౌర్జన్యాలు అరికట్టాలని, జెమిలి ఎన్నికల ప్రతిపాదనను ఉపసంహరించాలని, నిరుద్యోగ సమస్యను నివారించాలని, ట్రూ ఆఫ్ చార్జీలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర న్యూ కమిటీ కార్యవర్గ సభ్యులు గోపాల్, ఇర్ఫాన్, ఏటిఎం నాగరాజు, కొత్త కాలనీ నుంచి నల్లప్ప, శంకర్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

ఈద్గా, కబరస్తాన్ పరిరక్షణకై ముస్లిం మైనార్టీలు శాంతియుత దీక్ష

కదిరి, నవంబర్ 12 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుల గ్రామంలోని జామియా మసీదు, ఈద్గా, కబరస్తాన్ పరిరక్షణకై స్థానిక ఈద్గా ముందు ముస్లిం మైనార్టీలు మంగళవారం శాంతియుత దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు మాట్లాడుతూ.. గత 400 సంవత్సరాల నుంచి మసీదు, ఈద్గా కబరస్తాన్ ఆలనా పాలన కుటాగుల గ్రామ ముస్లింలు, జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో సంరక్షణ చేస్తున్నామన్నారు. ఇటీవల రోడ్డు విస్తరణలో భాగంగా ఈద్గాకు సంబంధించిన భూమి రహదారి విస్తరణలో కోల్పోయిందన్నారు. అయితే మసీదుకు, కబరస్తానాకు సంబంధం లేని దర్గా పీఠాధిపతి కెఎస్ఎస్ ఉబేదుల్లా అనే వ్యక్తి ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారాన్ని కాజేసేందుకు కుట్ర పన్నారన్నారు. అందుకు నిరసనగా ముస్లిం మైనార్టీలు శాంతియుత దీక్ష చేస్తున్నట్లు వారు తెలిపారు. అధికారులు స్పందించి కబ్రస్తాన్ ఫరిరక్షణకు స్థానికంగా ముస్లిం మైనార్టీలకే కమిటీలకు పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఉబేదుల్లాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఏపి ప్రభుత్వం వెంటనే వడ్డెర కార్పోరేషన్ చైర్మన్, పాలక మండలిని నియమించాలి

కదిరి, నవంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో సుమారు 40 లక్షలకుపైగా జనాభా కలిగిన వడ్డెర్లకు కార్పోరేషన్ చైర్మన్, పాలక మండలిని వెంటనే నియమించాలని వడ్డెర రాష్ట్ర నాయకులు సంపంగి గోవర్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడు తూ.. గతంలో బిసి కులాలకు, కార్పోరేషన్ చైర్మన్లు పాలక మండళ్లను నియమించారని గుర్తు చేశారు. అధిక జనాభా కలిగిన వడ్డెర్లకు పాలక మండలిని ఏర్పాటు చేయకపోవడం, వడ్డెర్లకు కలవరపెడుతోందని వాపోయారు. వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ పదవిని రాయలసీమ వారికి కేటాయించాలని, గతంలో గుంటూరుకు కేటాయించారు కనుక ప్రస్తుతం ఎక్కువ జనాభా కలిగిన రాయలసీమకు ఈ పదవి ఇవ్వాలన్నారు. ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో బిసి సబ్‌ప్లాన్‌కు 39వేల కోట్లు కేటాయించిన నిధుల్లో నుంచి వడ్డెర కార్పోరేషన్‌కు కనీసం రూ.1000 కోట్లు అయినా కేటాయించాలని సంపంగి గోవర్ధన్ డిమాండ్ చేశారు.

రబిలో 40 సబ్సిడితో వేరుశనగ విత్తన పంపిణీ

నంబులపూలకుంట, నవంబర్ 12 ప్రభాతవార్త

నంబులపూలకుంట మండలానికి 2024 రబి సీజన్‌కు మండలానికి మొత ం 900 క్వింటాలు వేరుశనగ కాయలు మంజూరు కావడం జరిగింది. ఇందులో కె6 800 క్వింటాళ్లు కె-1812(లేపాక్షి) 50 క్వింటాళ్లు, కె-1694 రకం 50 క్వింటాళ్లు మంజూరైనట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. కె-6, కె-1694 రకం ఒక బ్యాగుల పూర్తి ధర 2880-00,

సబ్సిడి ధర రూ.1152 రైతు కట్టవలసింది రూ.1728, లేపాక్షి రకం ఒక బ్యాగు పూర్తి ధర రూ.2550 సబ్సిడి ధర 1020 రైతు కట్టవలసింది 1530. కేవలం బోరు బావుల కింద సాగు చేసే రైతులకు మాత్రమే ఇ వ్వబడుతుందన్నారు. రైతుకు విస్తీర్ణం బట్టి 0-50 సెంట్లలోపు ఒక బ్యాగు 0-51-1.00 ఎకరాలోపు రెండు బ్యాగులు 1.01 ఎకరాల పైనున్న వారికి గరిష్టంగా మూడు బ్యాగులు ఇవ్వడం జరుగుతుంది. కావాల్సిన రైతులు పట్టాదార్ పాసుబుక్ జిరాక్స్ ఆధార్‌కార్డు జిరాక్స్ కరెంట్ బిల్లు తప్పనిసరి వేరుశనగకాయలు కావాల్సిన రైతులు మీకు సంబంధించిన రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని కోరారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు శనివారం విత్తన పంపిణీ చేయడం జరుగుతుంది.మంగళవారం నంబుల పూలకుంట-1, ధనియన్ చెరువు రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

నామ మాత్రంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

- రూ. 31500 రికవరీని ఆదేశించిన పీడి విజయేంద్ర ప్రసాద్

ప్రజావేదిక కార్యక్రమంలో డ్వామా పీడి

ఓబుళదేవరచెరువు, నవంబర్ 12, ప్రభాతవార్త : ఉపాధి హామీ పథకం ద్వారా 2023-24 సంవత్సరంలో చేపట్టిన వివిధ పనులకు సంబంధించిన 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నామమాత్రంగా సాగింది. మంగళవారం స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ సంక్షేమ వసతి గృహం ప్రాంగణంలో ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ ఆధ్వర్యంలో సామాజిక ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డ్వామా పీడి విజయేంద్రప్రసాద్, అంబుడ్స్‌మెన్ వెంకటశివారెడ్డి, ఏపిడి జ్యోతిలు హాజరయ్యారు. 2023-24 సంవత్సరంలో 14 పంచాయితీల పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ 6.23 కోట్లుతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు, ఉపాధి కూలీలకు పనిదినాలు, హార్టికల్చర్ మెటీరియల్, పంచాయితీ రాజ్ శాఖ ద్వారా రూ 3.35 కోట్ల నిధులతో నిర్మించిన రోడ్లుకు సంబంధించిన వివరాలను సామాజిక తనిఖీ బృందం ప్రజావేదికలో చదివి వినిపించారు. కాగా కేవలం రూ 31500 సొమ్ము మాత్రమే అవినీతి జరిగిందని లెక్కతేల్చి రికవరీకి అదేశించారు. క్షేత్ర స్థాయిలో భారీ అవినీతి జరిగినా వాటిని వెలికితీయడంలో సామాజిక తనిఖీ బృందం సభ్యులు విఫలం అయినట్లు బహిరంగంగా ప్రజలు విమర్శిస్తున్నారు. రాజకీయ నాయకులకు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఉపాధి పనులు కల్పించి పథకం యొక్క లక్ష్యాన్ని సాకారం చేసిన ఘనతను కీర్తించకపోడం విస్మయానికి గురిచేసిందని సభికులు గుసగుసలాడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సుధాకర్, టిఏలు, క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

మద్దినాయని పాల్యంలో గ్రామసభ.

గ్రామసభలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ మల్లికార్జున.

తనకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త: మండల పరిధిలోని మద్దినాయని పాల్యం గ్రామంలో జిపిఆర్ఎస్ గ్రామసభ ఏర్పాటు చేయడమైంది. రెవెన్యూ శాఖకు సంబంధించిన మూడు ఆర్జీలు ప్రజలు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ తహసీల్దార్ మల్లికార్జున మాట్లాడుతూ గ్రామంలో పట్టా పాసుబుక్కులు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే మాకు ఆర్జీ రూపంలో ఇవ్వాలని, వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఇన్‌చార్జ్ తహసీల్దార్ మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ అంజనప్ప, మండల సర్వే నరేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాల పర్యావేక్షణలో ఎస్సై గోపి

డ్రోన్ కెమెరాసహాయంతో పర్యావేక్షణ చేస్తున్న ఎస్సై గోపి

తనకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త: పుట్టపర్తి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తనకల్లు మండలంలో శాంతిభద్రతల పర్యావేక్షణకు, రోడ్డు ప్రమాదాలు, పేకాట మరియు కోడిపందాలు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం, గంజాయి అమ్మకం మరియు వాడకం మొదలగు నేరాల నియంత్రణకు మండలంలో ప్రత్యేక డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం జరిగిందని ఎస్సై గోపి తెలిపారు.

వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ వెంకటనారాయణ

అమదగూరు, నవంబర్ 12 ప్రభాతవార్త మండలంలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఎస్ఐ వెంకట నారాయణ మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆర్‌సిలు, లైసెన్స్‌లు, హెల్మెట్లు కలిగి వుండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను వాహనాల్లో తరలించరాదని, అతివేగం ప్రమాదకరమన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. కర్ణాటక మద్యం అమ్మినా రవాణా చేసినా వారిపై చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్, భాస్కర్, కానిస్టేబుల్ విజయ్‌కుమార్, జబీవుల్లా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సండూరు ఉప ఎన్నిక....

- శాంతియుత పోలింగ్‌కు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధం - జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

ఈవీఎంలతో పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

బళ్లారి, నవంబర్12, ప్రభాతవార్త; సండూరు అసెంబ్లీ క్షేత్రం ఉప ఎన్నిక బుధవారం జరగనుంది. శాంతియుతంగా, న్యాయసమ్మతంగా పోలింగ్‌కు జిల్లా యంత్రాం గం సర్వ సన్నద్ధ మయ్యిందని జిల్లాధికారి, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్‌కు మార్ మిశ్రా తెలిపారు. సండూరు విధానసభ ఉప ఎన్నికల నేపథ్యంలో సండూరు తహసీల్దార్ కార్యాలయంలో పత్రికాగోష్ఠిలో జిల్లాధికారి మాట్లాడారు. 13న ఉదయం 5;30 గంటలకు రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో నమూనా పోలింగ్ ప్రదర్శన జరుగు తుంది. అనంతరం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందన్నారు. పోలింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. సండూరు విధానసభ పరిధిలో మొత్తం 2,36,402 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,17,935 మంది పురుషులు, 1,18,438 మంది మహిళా ఓటర్లతో కలిసి 29 మంది ట్రాన్స్‌జెండర్స్ ఓటర్‌లు ఉన్నట్లు, మొత్తం 253 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సండూరు నగర పరిధిలో 68, రూరల్ పరిధిలో 185 పి.ఎస్.లు ఉండగా, సండూరులో 17, తోరణగల్‌లో 27, చోరనూరులో 16 పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం 60 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి వ్యవస్థ, విశ్రాంతి గది, శౌచాలయ వ్యవస్థతో పాటు అవసరమైన కనీస సౌలభ్యాలు కల్పించినట్లు చెప్పారు. సండూరు విధానసభ ఉప ఎన్నికకు సంబంధించి 324 బ్యాలెట్ యూనిట్లు, 324 కంట్రోల్ యూనిట్‌లు, 379 వీవీప్యాట్ ఈవీఎంలను వినియోగించినట్లు, అదనంగా 304 బ్యాలెట్ యూనిట్లు, 304 కంట్రోల్ యూనిట్లు, 329 వీవీ ప్యాట్‌లు యంత్రాలు ఉంచినట్లు తెలిపారు. పారదర్శకంగా ఎన్నికలు జరిగేవిధంగా అన్ని దశల్లో ఈవీఎం యంత్రాలను పరిశీలన జరిపినట్లు, సమస్య లేకుండా ఈవీఎంల పనితీరు చక్కగా ఉన్నదని తెలిపిన జిల్లాధికారి, కేంద్ర ఎన్నికల కమిషన్ పోలింగ్ ప్రక్రియలో ప్రతిఒక్కరూ తప కుండా పాల్గొనేలా క్షేత్రం పరిధిలో ప్రభుత్వ, ప్రభుత్వేతర, ప్రయివేట్‌రంగంలోని ఉద్యోగులకు వేతన సమేతంగా సెలవు ప్రకటించినందున అందరూ తప్పకుండా పోలింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సండూరు ప్రాంతంలో హెచ్చుగా పరిశ్రమలు, ఫ్యాక్టరీలు ఉండడం వల్ల కార్మికులందరూ పోలింగ్‌లో పాల్గొనేవిధంగా అవసరమైన చర్యలు చేపట్టినట్లు వివరించారు. పోలింగ్ ప్రక్రియ ముగిశాక సండూరు పట్టణంలోని ప్రభుత్వ ఫస్ట్ గ్రేడ్ కాలేజీలో ఈవీఎంల యంత్రాలను డీ మస్టరింగ్ చేయడం జరుగుతుంది, అనంతరం ఈవీఎంలను బళ్లారిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీకి తరలించడం జరుగుతుంది, 23న ఓట్ల లెక్కింపు కార్యం బళ్లారిలోనే జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ డా.శోభారాణి మాట్లాడుతూ సండూరు ఉప ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, ఎన్నికల బందోబస్తు కోసం సుమారు 1036 పోలీసు సిబ్బందిని నియమించినట్లు, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో హెచ్చు నిఘా వేసినట్లు చెప్పారు. 676 మంది సివిల్ పోలీసులు, డీయస్పీలు-03, సీఐలు-06, పీఎస్ఐలు-14, ఏఎస్ఐలు-22, హెచ్‌సీలు-190, పీసీలు-221, హోంగార్డ్స్-160, కేఎస్ఆర్‌పీ-360 మందితో పాటు అధికారులు, సిబ్బంది, మొత్తం 1036 పోలీసు సిబ్బందిని నియమించినట్లు వివరించారు. ఈ సందర్భంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, టీపీఈఓ షడాక్షరయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు - సిఐ

: లైసెన్స్‌ను పరిశీలిస్తున్న సిఐ

యల్లనూరు, నవంబర్ 12 ప్రభాతవార్త మద్యం సేవించి వాహనాలను నడపరాదని రూరల్ సిఐ సత్యబాబు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం సమీపంలోని తిరుమలాపురం క్రాస్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనదారులు లైసెన్స్, ఆర్‌సి ఖచ్చితంగా కలిగి ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదని మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదన్నారు. పరిమితికి మించి వేగంతో వాహనాలు నడపరాదని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీరామ్‌ప్రసాద్, కానిస్టేబుల్ బాలరాజు, నవన్, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు

--పాల్గొన్న పోలీసు, ఐసిడిఎస్ అధికారులు

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇఒఆర్‌డి

యాడికి, నవంబర్ 12 ప్రభాతవార్త మండల కేంద్రంలోని ఎంపిడిఓ సమావేశ భవనంలో మంగళవారం మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల రక్షణతో పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఇందులో 100, 108, 1930, 1906, 101, 104, 112, 181 తదితర డయల్ నెంబర్ల గురించి అవగాహన కల్పించారు. అనంతరం సమావేశానికి హాజరైన వారికి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి సెల్ ఎస్‌సి జిల్లా ఉపాధ్యక్షులు గండికోట లక్ష్మణ్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీర్రాజు, సిఐ ఈరన్న, ఐసిడిఎస్ సిడిపిఓ సాజిదాబేగం, లాయర్లు శివరామకృష్ణ, కొండయ్య, గోపాల్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంషాద్‌బేగం, గండికోట లక్ష్మణ్, రాజు, రంగస్వామి, అంగన్‌వాడి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

యల్లనూరు, నవంబర్ 12 ప్రభాతవార్త మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒఆర్‌డి మనోహర్‌బాబు మాట్లాడుతూ 2024-25 సంబంధించి గ్రామ పంచాయతీల్లో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులను చేసి గ్రామ పంచాయతీలకు వస్తున్న నిధులు గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను కలుపకుని చేపట్టాల్సిన పనులను రూపొందించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లోకేష్‌కుమార్, పంచాయతీ కార్య దర్శులు సలీం, మాబు, నాగలక్ష్మి, రెహమాన్, స్నేహ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ముగ్గురు మోటర్‌సైకిళ్ల దొంగలు అరెస్ట్

- 6 మోటర్‌సైకిళ్లు స్వాధీనం

మోటర్‌సైకిళ్ల దొంగలను అరెస్ట్ చేసిన దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త పట్టణంలోని చుక్కలూరు బ్రిడ్జి వద్ద మంగళవారం ముగ్గురు మోటర్‌సైకిళ్ల దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 6 మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సిఐ సాయిప్రసాద్ తెలిపారు. పట్టణ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ తన సిబ్బందితో చుక్కలూరు బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా తాడిపత్రి పట్టణం సిపిఐ కాలనీకి చెందిన తలారి నారాయణ, హరిజనవాడకు చెందిన ముచ్చుకోట పెద్దన్న అలియాస్ చిన్న, బాపనపల్లి గ్రామానికి చెందిన దూదేకుల తెలికి రఫీలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి వివిధ ప్రాంతాల్లో చోరీ చేసిన 6 మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

ఎన్‌పిసిఐ యాక్టివేషన్ ప్రక్రియ ఈ నెల 17లోపు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 12 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి సచివాలయం పరిధిలో ఐపిపిబి ఖాతాలు, ఎన్‌పిసిఐ యాక్టివేషన్ నవంబర్ 17లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐపిపిబి ఖాతాలు మరియు ఎన్‌పిసిఐ యాక్టివేషన్ కార్యక్రమానికి మొదటి ప్రాధాన్యతగా తీసుకుని 17వతేదీ లోపు పూర్తి చేయాలని అలసత్వం వహించకూడదని తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు సెక్రటరీల వారిగా మీరు ప్రతి రోజు రివ్యూ చేయాలని, మున్సిపాలిటీ, మండలాల వారిగా రోజు వారి నివేదికలు పంపే విధంగా చూడాలని డిపిఒ, కో ఆర్డినేటర్ ధనుంజయ ఆదేశించారు. ఎన్‌పిసిఐ ఆక్టివ్ 2,99,775 చేయాలని 17.36 శాతం మాత్రమే పూర్తయిందని అధికంగా పెండింగ్‌లో వున్న మండలాలు కంబదూరు, కనేకల్, కళ్యాణదుర్గం అర్బన్ వున్నాయని వీరంతా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలను ఆదేశించారు. సచివాలయంలోని వున్న సిబ్బందితో మైక్రో ప్లానింగ్ చేసి లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. పోలీసు, డిడి సోషల్ వెల్ఫేర్, ఏడి సర్వే, డిఎంఅండ్‌హెచ్ఓ, హార్టికల్చర్, అగ్రికల్చర్, సిరికల్చర్, పశుసంవర్ధకశాఖ, ఫిషరీస్‌లో వున్న సిబ్బంది ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసే విధంగా చేడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎన్‌పిఐసి లింకు సంబంధించి బ్యాంకు అధికారులను సమన్వయం చేసుకుని పూర్తి చేసే విధంగా చూడాలని ఎల్‌డిఎంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ, జెడ్‌పి సిఇఒ, డిఎల్‌డిఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, డిఇఒ, సోషల్ వెల్ఫేర్, ఎడి, సర్వే, డిఎంఅండ్‌హెచ్ఓ, హార్టికల్చర్, అగ్రికల్చర్, సిరికల్చర్, పశుసంవర్ధకశాఖ, ఫిషరీస్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో రాజీపడేది లేదు

- రూ.35 లక్షలతో శ్రీధర్‌గడ్డ సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గణేష్ శంకుస్థాపన

బళ్లారి, నవంబర్12, ప్రభాతవార్త; జిల్లాలోని కంప్లీ క్షేత్రం పరిధిలోని శ్రీధర్‌గడ్డ గ్రామంలో ఎస్‌సీపీ, టీఎస్‌పీ యోజన నిధులతో సుమారు 35 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు క్షేత్రం ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ గ్రామస్తుల సమక్షంలో భూమిపూజ చేశారు. ఈ సందర్భంలో మాట్లాడిన ఎమ్మెల్యే క్షేత్రంలో ఇప్పటికే వేలాది కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యాలను చేపట్టినట్లు, శ్రీధర్‌గడ్డ గ్రామ సమీపంలో గుడార్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలకు తాగునీరు, సీసీ రోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులను చేసినట్లు, అభివృద్ధి విషయంలో తానెప్పుడూ రాజీ పడేదిలేదని, ఇప్పటికే అనేక యోజనలు కార్యరూపానికి తెచ్చినట్లు, మరికొన్ని పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపా రు. ప్రజల సమస్యలు, కష్టన ష్టాలు తీర్చేందుకు తానె

04ATP12_04ATP12.qxd 12-11-2024 PM 11:00 Page 1

ఆశ్చర్యం కలిగించిన కేటాయింపు - టి.లక్ష్మినారాయణ

అనంతపురం, నవంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక బడ్జెట్ 2024-25లో నాకు ఆశ్చర్యం కలిగించిన అంశం, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు పద్దు కింద ఏకంగా రూ.2,438.94 కోట్లు కేటాయించడం అని ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి అధ్యయన వేదిక కన్వీనర్ టి.లక్ష్మినారాయణ వెలల్లడించారు. బుధవారం ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ.. ఈ కేటాయింపులలో గాలేరు-నగరి సుజల స్రవంతి రెండవ దశ నిర్మాణానికి రానున్న 4 నెలల కాలంలో ఎంత వ్యయం చేస్తారన్న హిమాలయ పర్వతమంత ప్రశ్న నా బుర్రను తొలిచేస్తున్నది ఆయన అభిప్రాయ పడ్డారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గాలేరు-నగరి సుజల స్రవంతి రెండవ దశ నిర్మాణానికి ఐదేళ్ల కాలంలో ఒక్క రూపాయి కేటాయించకుండా ఆ ప్రాజెక్టును అటకెక్కించింది. చంద్రబాబునాయుడు ప్రభుత్వం ప్రకటించిన ఆరు ప్రాధాన్యతా ప్రాజెక్టులలో గాలేరు-నగరి సుజల స్రవంతి రెండవ దశ లేదు. కానీ, పోలవరం జాతీయ ప్రాజెక్టు తర్వాత బడ్జెట్‌లో అత్యధిక కేటాయింపు చేసింది గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుకే అందుకే ఖర్చు చేస్తారా అన్న అనుమానం వచ్చింది అంతే అన్నారు.

ప్రభుత్వం ప్రకటించిన ఆరు ప్రాధాన్యతా ప్రాజెక్టులలో గాలేరు-నగర సుజల స్రవంతి రెండవ దశ లేకపోవడంతో స్పందించి, గాలేరు-నగరి సుజల స్రవంతి రెండవ దశ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని విజ్ఞప్తిచేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పది రోజుల క్రితం నేను ఉత్తరం కూడా వ్రాశాను అని ఆయన గుర్తు చేశారు. ప్రాజెక్టుకు బడ్జెట్‌లో భారీ కేటాయింపు నాలుకపై తేనే రాసినట్లు ఊరించడానికి మాత్రమే కాకూడదు, అన్నదే నా ఆకాంక్ష అని టి.లక్ష్మినారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

అసత్య ఆరోపణలు మానుకుని వాస్తవాలను తెలియజేయండి

- సిహెచ్‌సిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి
- విలేకరుల సమావేశంలో సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకార్తికరెడ్డి

పామిడి, నవంబర్ 12 ప్రభాతవార్త

నిస్వార్థ సేవలకు అందిస్తున్న ప్రభుత్వ వైద్యులపై అసత్య ఆరోపణలు మానుకుని వాస్తవాలను తెలియజేయాలని సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకార్తికరెడ్డి పేర్కొన్నారు. సిహెచ్‌సిలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తికరెడ్డి మంగళవారం డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ రాఘవేంద్రరెడ్డి, డా.మహేష్, డాక్టర్ కమాలాధర్‌లతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సిహెచ్‌సిలో మెరుగైన వైద్యసేవలు అందుతూన్నయని అసత్య ఆరోపణలు చేస్తూ వైద్యుల మనోభావాలకు దెబ్బతీయవద్దన్నారు. జిల్లాలో ఎక్కడాలేని విధంగా పామిడి కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో రోజుకు 500 నుంచి 600 వరకూ ఓపి వైద్యసేవలను అందిస్తున్నామని తెలిపారు. హెచ్‌డిఎస్ నిధులు వినియోగం, ఆరోగ్యశ్రీ కేసుల నమోదు, జనన ధృవీకరణ పత్రాల మంజూరులో ఎలాంటి అవకతవకలు జరగలేదని తెలియజేశారు. విధినిర్వాహణలో ఎవ్వరూ ఎటువంటి అవినీతికి పాల్పడలేదని ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేకున్నప్పటికీ ఓ దినపత్రిక (వార్తకాదు)లో జర్నలిస్టుగా ఉన్నటువంటి వ్యక్తి తమ వారిని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో ఒప్పంద కార్మికులుగా చేర్చుకోవాలని తనపై ఒత్తిడి చేయడంతో ఒప్పంద కార్మికులుగా చేర్చు కోవటం మా పరిధిలో లేదని డిసిహెచ్‌ఎస్ పరిధిలో ఉంటుందని తెలియజేస్తున్నప్పటికీ ఆయన మా (ప్రభుత్వ వైద్యులు)పై పనికట్టుకుని పదేపదే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తుండటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సిహెచ్‌సిలో అక్రమాలు అవినీతి జరుగుతున్నట్లైతే ఎవ్వరైనా అసత్య ఆరోపణలు చేయకుండా వాస్తవాలను తెలియజేస్తూ పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయవచ్చని మా ఉన్నతాధికారులు విచారించి చర్యలు తీసుకుంటారని తెలియజేస్తూ ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేయటం మానుకోవాలని డాక్టర్ శివకార్తిక రెడ్డి హితవు పలికారు.

మాట్లాడుతున్న సిహెచ్‌ఎస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకార్తికరెడ్డి

డిఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం - బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కుష్బూ కొఠారి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త

బిసి సంక్షేమశాఖ రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనంతపురంలోని బిసి స్టడీ సర్కిల్‌లో డిఎస్సీ (యస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్) పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కుష్బూ కొఠారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

టెట్(టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన వారికి అనంతపురం జిల్లాకు చెందిన బిసి, ఎస్సీ, ఎస్‌టి, ఇడబ్ల్యూఎస్ కింద ఇబిసి అభ్యర్థుల నుంచి డియస్సీ (యస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్) పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తు స్వీకరిస్తామన్నారు. ఇందులో బిసిలకు 66 శాతం, యస్సీలకు 20 శాతం, యస్‌టిలకు 14 శాతం వీరితో పాటు అదనంగా ఇబిసి అభ్యర్థుల నుంచి ఇడబ్ల్యూఎస్ కోటా కింద 10 శాతం సీట్లు కేటాయించామన్నారు. మొత్తం 220 మందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. టెట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు. ఈశిక్షణకు నవంబర్ 14వ తేదిలోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గతములో దరఖాస్తు చేసిన వారు మరలా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. నవంబర్ 16వ తేది నుంచి 60 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణా కాలంలో 75 శాతం హాజరు ఉన్నవారికి స్టైఫండ్, స్టడీ మెటీరియల్ అందజేయడం జరుగుతుందన్నారు. డిఎస్సీ (ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్) టెట్ (టీచర్ ఎలిజబులిటీ టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు టెట్ మార్కుల జాబితా, టిసి, డిగ్రీ మార్కు లిస్టులు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం (తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2లక్షలలోపు మాత్రమే), ఆధార్ బ్యాంకు పాస్‌బుక్, 2 పాస్‌ఫోటో జైజ్ ఫోటోలు జతపరిచి అనంతపురంలోని ఆంధ్రప్రదేశ్ బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో మీ దరఖాస్తు అందజేయాలన్నారు. మరిన్ని వివాలకు నేరుగా కార్యాలయంలోగాని 08554- 275575, 7799043773లో సంప్రదించాలని కోరారు.

మతి భ్రమించిన కూటమి ప్రభుత్వం

- ఎన్డీయే కూటమి నియమించిన వాల్మీకి రాష్ట్ర అధ్యక్షురాలు బొజ్జమ్మని తొలగించాలి

రాప్తాడు, నవంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మను పదవి నుంచి వెంటనే తొలగించాలని రాప్తాడు వాల్మీకి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా రాప్తాడు మండల కేంద్రంలోని వాల్మీకి విగ్రహం ముందు సంఘం నాయకులు సమావేశమై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సంవత్సరాల నుంచి వాల్మీకులు హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు, ఆందోళనలు చేసినవారు పార్టీ కోసం అహర్నిశలు శ్రమించినవారు ఎంతో మంది ఉన్నారనే విషయం ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. అలాంటి వారిని చైర్మన్‌గా నియమించకుండా ఏకీలా (పాల ఏకిల) సామాజిక వర్గానికి చెందిన కర్నూలు జిల్లా ఆలూరు వాసి ఎలాంటి అనుభవం లేని బొజ్జమ్మను వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్‌గా నియమించడం ప్రభుత్వ పెద్దలకు తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు కుంటిమద్ది రమేష్, పేరూరు మోహన్, బోయ రామాంజినేయులు, పుల్లల రేవు బాలరాజు, అంజి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వాల్మీకులు

ఇండోర్ స్టేడియంలో జనరేటర్ దొంగతనంపై ఫిర్యాదు చేసిన సరిపూటి రమణ

అనంతపురం అర్బన్, నవంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురం నగరం పరిధిలోని అశోక్ నగర్‌లో ఉన్నటువంటి ఇండోర్ స్టేడియం 135 కెవి సామర్థ్యం కలిగిన లక్షలు విలువ చేసే జనరేటర్ దొంగతనానికి గురి అయిన విషయంపై మంగళవారం అనంతపురం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ ఒకటో నెంబర్ పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ విషయం గురించి ఇండోర్ స్టేడియంలో ఉన్న క్రీడాకారులు అధికారిని ప్రశ్నించగా మరమ్మత్తులకు ఇచ్చానన్నారు. ఎన్నిరోజులకు తిరిగే తేకపోవడం అనుమానం వచ్చి క్రీడాకారులు శాసన సభ్యులు దగ్గుపాటి ప్రసాద్‌కి కార్పోరేటర్ సరిపూటి రమణకి తెలపడంతో వారు వివరాలు ఆరా తీస్తే ఇండోర్ స్టేడియంలో ఉన్నటువంటి అధికారి డిఎస్‌డిఓ షఫీ అమ్ముకున్నట్లు తెలిసిందని చెప్పారు. దానికిగాను ఒకటవ పోలీస్‌స్టేషన్‌షఫీ మీద కేసు నమోదు చేయాల్సిందిగా సిఐని కోరిన అనంతపురం తెలుగుదేశం పార్టీ మాజీ కార్పోరేటర్ సరిపూటి రమణ మాజీ నగర అధ్యక్షులు కృష్ణకుమార్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మున్వర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మణికంఠ బాబు డిష్ ప్రకాష్ సరిపూటి శ్రీకాంత్ కోరడం జరిగింది. సీఐ యాదవ్ స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

గ్రామ పంచాయితీ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం

గుంతకల్లు డిఎల్‌డిఓ విజయలక్ష్మి

పామిడి, నవంబర్ 12 ప్రభాతవార్త

.గ్రామ పంచాయితీ వ్యవస్థ బలోపేతం చేస్తూనే గ్రామీణాభివృద్ధి, ప్రజా భ్యున్నతికి పాటుపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని గుంతకల్లు డిఎల్ డిఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. 2025-26 సంవత్సరానికి గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయటంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయితీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, విఓ ప్రెసిడెంట్లకు శిక్షణా తరగతులను నిర్వహించారు. గ్రామ పంచాయితీల ఆర్థికాభివృద్ధి లక్ష్యాన్ని సాధించటం కోసం రాజ్యాంగంలో 11వ షెడ్యూల్ ప్రకారం 29 అంశాలను అమలు చేయటం గ్రామ పంచాయితీల బాధ్యత అని ఈనేపథ్యంలో ప్రభుత్వ సంక్షేమం, గ్రామీణా భివృద్ధికి కృషి చేసేందుకు ముందుకు సాగుతోందన్నారు. మీరంతా సమన్వయం సాధిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంపిడిఓ తేజోష్ణ, ఈఓఆర్డి కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుంతకల్లు డిఎల్ డీఓ విజయలక్ష్మి

ఆస్తి విషయంలో రక్త సంబంధీకులే మోసం చేశారు

- పోలీసులను ఆశ్రయించాం..మీడియాతోశాంతి స్వరూప్

అనంతపురం కల్చరల్, నవంబర్ 12 ప్రభాతవార్త

ఆస్తి విషయంలో రక్త సంబంధుకులే తమను మోసం చేశారని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శాంతి స్వరూప్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. తన ప్రమేయం లేకుండా తన బంధువులు ఫోర్జరీ సంతకాలతో తన ఆస్తిని కాజేశారని ఆరోపించారు. అదే విధంగా తన తండ్రిని దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బలవంతంగా తన తండ్రి చేత వీలునామా రాయించారని, అందులో తన తండ్రిని బెదిరించి సంతకాలు చేయించారని ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశానని, పోలీసులు ఎఫ్‌ఆర్‌ఐ నమోదు చేసినట్లు శాంతి స్వరూప్ తెలిపారు. తనకు జరిగిన అన్యాయంపై పోలీసు శాఖ సత్వరమే స్పందించి అన్ని విధాలా తనకు న్యాయం చేసేందుకు సహకరిస్తుందని చెప్పారు. ప్రతి విషయంలోనూ తనకు అండగా నిలిచిన పోలీస్ విభాగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మీడియాతో శాంతి స్వరూప్

బడిబయటి పిల్లలను గుర్తించి పాఠశాలలకు

బయట ఆడుకుంటున్న పిల్లలను గుర్తిస్తున్న అధికారులు

అంగన్‌వాడీ సెంటర్‌లో జాయిన్ చేసిన అధికారులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త

మహిళా, శిశు సంక్షేమ శాఖ పిడి డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్ వారు సంయుక్తంగా మంగళవారం స్థానిక రాచానపల్లి దగ్గర గల అక్కమ్మ వారి గుడి దగ్గర బడి బయటి పిల్లలు మొత్తం 30 మంది ఉన్నారు. అందులో 13 మంది పిల్లలను మినీ అంగన్‌వాడీ సెంటర్‌లో జాయిన్ చేయడం జరిగింది. మిగిలిన 17 మంది పిల్లలను ఎంయుతో మాట్లాడి స్కూల్‌లో జాయిన్ చేయించడి చెప్పడం జరిగింది. ఐదు మంది గర్భవతి సంబంధిత అంగన్‌వాడీ సెంటర్లలో రిజిస్టర్ చేయించడం జరిగింది. ఈ విజిట్‌లో ప్రాజెక్ట్ డైరెక్టర్ డిసిపిఓ మంజునాథ్, మినీ అంగన్‌వాడీ సెంటర్ ఈచర్, సిహెచ్‌ఎల్ స్టాఫ్ పాల్గొన్నారు.

జియో ట్యాగింగ్‌ను పకడ్బందీగా చేపట్టాలి

- గుంతకల్లు డిఎల్‌డిఓ విజయలక్ష్మి

పామిడి, నవంబర్ 12 ప్రభాతవార్త

జియో ట్యాగింగ్‌ను పకడ్బందీగా చేపట్టాలని గుంతకల్లు డిఎల్‌డిఓ విజయలక్ష్మి సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. పట్టణంలో జరుగుతున్న జియో ట్యాగింగ్ సర్వేను మంగళవారం ఎంపిడిఓ తేజోష్ణతో కలిసి గుంతకల్లు డిఎల్‌డిఓ విజయలక్ష్మి పరిశీలించారు. ఇంటిలో ఎంత మంది ఉన్నారో గుర్తించి వారి వివరాలు ఇంటి నెంబరు ఫోటోను తీసి బయోమెట్రిక్ వేయిస్తూ జియో ట్యాగింగ్ చేయటం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వర్తింపజేయడానికి అవకాశం ఉంటుందన్నారు. గ్రామ పంచాయితీ ఈఓ గోపాల్, సచివాలయ ఉద్యోగులను తదితరులు పాల్గొన్నారు.

జియో ట్యాగింగ్ సర్వేను పరిశీలిస్తున్న గుంతకల్లు డిఎల్ డిఓ విజయలక్ష్మి

చిన్నపిల్లల్లో నిమోనియా వ్యాధిని నివారించండి

- ఇన్‌చార్జ్ జిల్లా వైద్యాధికారి సుజాత

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 12 ప్రభాతవార్త

ప్రపంచ నిమోనియా దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇన్‌చార్జ్ అధికారి డాక్టర్ సుజాత కార్యాలయంలోని తన చాంబర్‌లో పత్రికా సమావేశం, పోస్టర్ల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత, ప్రోగ్రాం అధికారి డాక్టర్ యుగంధర్ నిమోనియా వ్యాధి గురించి వివరించారు. నిమోనియా వ్యాధి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రాణాంతకమైన వ్యాధిగా వున్నదని నిమోనియా వ్యాధి ఊపిరితిత్తుల్లో అసాధారణ ద్రవం చేరడం వల్ల శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది కలిగించే పరిస్థితి తలెత్తుతుందని దీనిని ఊపిరితిత్తుల్లో నెమ్ము చేరడం అని కూడా అంటారని నిమోనియా వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందని మనం శ్వాస తీసుకుంటున్నప్పుడు గాలితో పాటుగా నిమోనియా వ్యాధి కారక క్రిములు వైరస్, బాక్టీరియా, ఫంగస్ ఒకరి నుండి ఒకరికి చేరి ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ కలుగుతుందని, 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోషకాహారలోపం కలిగిన పిల్లలకు 60 సంవత్సరాలు పైబడిన వారికి ఈ నిమోనియా వ్యాధి తీవ్రంగా వ్యాపిస్తుందన్నారు. ఈ వ్యాధి లక్షణాలు దగ్గు, జ్వరం, చాతినొప్పి, గళ్ల పడడం, చర్మం నీలిరంగులోకి మారడం వుంటాయన్నారు. ఈ వ్యాధి నివారణ కోసం 6 నెలలు తల్లిపాలు మాత్రమే పట్టడం వ్యాధి నిరోధక టీకాలు వేయించడం, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటికి రుమాలు అడ్డుపెట్టుకోవడం సరిపడా అనుబంధ పోషకాలు ఇవ్వడం, క్రమం తప్పకుండా విటమిన్ ఏ ద్రావణం ఇవ్వడం చిన్నపిల్లలను వెచ్చగా వుంచడం, చేతులు తరుచుగా నీటితో శుభ్రం చేసుకోవడం, తేమ, చల్లని వాతావరణానికి దూరంగా వుంచడం, జన సమర్థ ప్రదేశాలకు పిల్లలను తీసుకుని పోకుండా వుండడం యాంటీబయాటిక్స్ మందులు వాడడం, ముఖ్యంగా వాయు కాలుష్య నివారణ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ వ్యాధి నివారణ కోసంనఈ నెల 12 నుండి ఫిబ్రవరి 25వతేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఆశావర్కర్లు, ఎఎన్‌ఎంలు ఇతర వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి నిమోనియా వ్యాధితో బాధపడుతున్నటువంటి పిల్లలు, వృద్ధులను గుర్తించి వ్యాధి నయం కావడానికి అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని డిఎంహెచ్ ఒ ఒక ప్రకటనలో తెలిపారు. నిమోనియా వ్యాధిపై అవగాహన కల్పించేందుకు పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అనుపమ జేమ్స్, డాక్టర్ గంగాధర్‌రెడ్డి, స్టాటిస్టికల్ అధికారి మహమ్మద్‌రఫీ, కార్యాలయం పరిపాలన అధికారి గిరిజ, మనోహర్‌రావు, డెమో త్యాగరాజు, డిప్యూటి డిఎంహెచ్ఒ గంగాధర్, డిఎస్‌వి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

సాగునీటికేటాయింపులపై పున:సమీక్షించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ - హంద్రీనీవా కాలువ వెడల్పుకు 6,700 కోట్లకుగాను 867.75 కోట్లు కేటాయించారు - జిల్లా ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టాలి

అనంతపురం, నవంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర బడ్జెట్‌లో హంద్రీనీవాకు గతం కంటే నిధులు పెంచడాన్ని సిపిఎం జిల్లాకమిటీ స్వాగతిస్తోంది. పెంచిన నిధులను నిర్దిష్ట కాల పరిమితిలోపు ఖర్చు చేసి జిల్లా వ్యవసాయాన్ని ఆదుకోవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా సాగునీటి వనరుల అభివృద్ధికి ఏడు వేల కోట్లు అవసరం కాగా వెయ్యి కోట్లలోపు మాత్రమే కేటాయించారు. జిల్లాకు జీవనాడిగా ఉన్న హెచ్‌ఎల్‌సి స్టేజ్ 1, స్టేజ్-2 పనుల కోసం 792 కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదించగా కేవలం 28.2 కోట్లు మాత్రమే కేటాయించడంపై పున: సమీక్ష చేసి నిధులు పెంచాలన్నారు. హెచ్‌ఎల్‌సి ఆయకట్టు రైతులు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలను బడ్జెట్ ప్రతిపాదనలు నీరుగార్చాయన్నారు. గత ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసిన హెచ్‌ఎల్‌సి ఆధునీకరణ పనులను పూర్తి చేస్తామని కూటమి నేతలు ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అందుకు తగ్గట్టుగా నిధులు కేటాయించలేదు. తుంగభద్ర డ్యాంను రక్షించుకునేందుకు కొత్త గేట్లను తక్షణం ఏర్పాటు చేయాలని కేంద్ర జల వనరుల శాఖ నిపుణులు నివేదిక ఇచ్చారు. దీనికి అవసరమైన నిధుల గురించి ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. బొమ్మనహాళ్ మండలంలో 15 సంవత్సరాల క్రితం ప్రతిపాదించిన ఉంతకల్లు రిజర్వాయర్ గురించి ఆర్థిక మంత్రి మాట్లాడలేదు. హంద్రీనీవా కాలువ వెడల్పుకు 6,700 కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదించగా 867.75 కోట్లు మాత్రమే కేటాయించారు. పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రి ఇన్‌చార్జ్ హామీ అమలు కావాలంటే ఈ నిధులు సరిపోవు, బిటి ప్రాజెక్టు, పేరూరు ప్రాజెక్టులను పూర్తి చేస్తారని రైతులు ఎదురు చూస్తున్నారు. పిఎబిఆర్ కుడి కాలువ, యఆడికి కాలువ, సుబ్బరాయ సాగర్ పనులు పూర్తిచేయాలి. జిల్లా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ చర్చల సందర్భంగా జిల్లా ఎంఎల్‌ఎలు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఏడు వేల కోట్ల నిధులు రాబట్టాలని కోరారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

కనకదాస జయంతిని విజయవంతం చేద్దాం

బుక్కరాయసముద్రం నవంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురంలోని గుత్తిరోడ్డులో ఉన్న కేటీఆర్ ఫంక్షన్ హాల్లో ఈ నెల 18వ తేదిన జరిగే కనకదాస 537వ జయంతి వేడుకలను విజయవంతం చేద్దామని జిల్లా కురవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రం లోని యల్లమ్మ తల్లి దేవాలయంలో కురవ సంఘం ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేసి జయంతి వేడుకలను విజయవంతం చేద్దామని కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురవ సంఘం అధ్యక్షులు బోరం పల్లి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య, కార్యదర్శిలు ఆవుల కృష్ణయ్య, అక్కినారాయణ, కృష్ణమూర్తి, మాజి ఎంపీటీసి చెరుకూరి నారాయణస్వామి, నారాయణస్వామి, నాగేంద్ర, రాజ గోపాల్, అక్కులప్ప, వీరనాంప్ప, దాసి తదితరులు పాల్గొన్నారు.

కనకదాస జయంతి వేడుకల కరపత్రలను విడుదల చేస్తున్న

తెప్పోత్సవాన్ని విజయవంతం చేయండి

- టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ

శింగనమల, నవంబర్ 12 ప్రభాతవార్త

నేడు శింగనమల మండల కేంద్రంలోని శ్రీరంగరాయల చెరువులో నిర్వహించే తెప్పోత్సవ కార్యక్రమంలో మండల ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి మండల కడన్వీనర్ గుత్తా ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ బుధవారం సాయంత్రం 4 గంటలకు తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరవుతున్నట్లు ఈ తెప్పోత్సవం తిలకించడానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నేతలు పాల్గొనాలని ఆయన కోరారు.

గుత్తా ఆదినారాయణ

నిరక్షరాస్యులు లేకుండా చేద్దాం..

- వయోజన విద్య సూపర్‌వైజర్ శ్రీధర్

శింగనమల, నవంబర్ 12 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా నిరక్షరాస్యులు లేకుండా చేద్దామని వయోజన విద్య సూపర్‌వైజర్ శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వెలుగు మండల సమాఖ్యలో యామినేటర్లకు వాలెంటీర్లకు ఐకెపి సిబ్బందికి మహిళా సంఘాల సభ్యులకు నిరక్షరాస్యులను, అక్షరాస్యులుగా మార్చేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వయోజన విద్య సూపర్‌వైజర్ శ్రీధర్, ఏరియా కోఆర్డినేటర్ రాజ లక్ష్మి హాజరయ్యారు. ప్రతి మంది నిరక్షరాస్యులను ఒక వాలెంటీర్‌ను ఎంపిక చేసి గ్రామాల్లో వారు సాయంత్రం 5 నుంచి 7 వరకు వారికి చదువు నేర్పించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నిర్మలా కుమారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, ఏపి ఎం వీరనారప్ప, సిసిలు, మహిళా మండలి సమాఖ్య అధ్యక్షులు హాజరయ్యారు.

మాట్లాడుతున్న వయోజన విద్య సూపర్‌వైజర్ శ్రీధర్

అంబేద్కర్‌నగర్‌లో పర్యటించిన మున్సిపల్ కమీషనర్

తాడిపత్రిటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త

పట్టణంలోని అంబేద్కనగర్‌లో మంగళవారం మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా కమీషనర్ వెంట బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనేయులు వున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు వార్డులోని చెత్త, అండర్‌డ్రైనేజి, సిసిరోడ్లలో గుంతలు తదితర వాటి గురించి కమీషనర్‌కు వివరించారు. అనంతరం కమీషనర్ వార్డులోని సచివాలయం సిబ్బంది, అధికారులతో మాట్లాడుతూ సమస్యలను త్వరగా పరిష్కరించి ప